

# సరస్వతి నిలయం.. సమస్యల వలయం...

### పెచ్చులూడుతున్న పాఠశాల భవనం
### భయాందోళనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు
### పట్టించుకోని అధికారులు

**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 24**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క గొప్పలు చెబుతోంది కానీ... ఆచరణలో మాత్రం తూతూమంత్రంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు అంటున్నారు. కావలి పట్టణంలోని ముసునూరు లోని ఎస్సీ కాలనీలో ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ లో





పరిస్థితి దారుణంగా ఉంది. ఈ పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులు 63 మంది విద్యార్థులు ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్నారు. అయితే ఈ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పై కప్పు స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. పిల్లర్లోని ఇనుప సువ్వలు బయటకు వచ్చున్నాయి. ఏ సమయంలో ఎక్కడ పేచ్చులు ఊడి పిల్లల మీద పడిపోతాయో అని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఐదు మంది ఉపాధ్యాయులు ఉన్న ఈ పాఠశాలలో సరిపడా తరగతి గదులు కూడా లేకపోవడంతో విద్యార్థులకు పాఠాలు బోధించడానికి పాఠశాలలో సరిపడా వసతులు లేకపోవడంతో పిల్లల్ని వరండాలో కూర్చోబెట్టి పాటలు బోధించాల్సి వస్తుందని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు. విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోకుండా నిద్రావస్థలో ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వర్గాలు సత్వరమే స్పందించి పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు, పాధ్యాయులు కోరుతున్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# రెవెన్యూ కార్యాలయాలకు సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో ప్రజలు వస్తారు

### రాజకీయ ఒత్తిడిలకు తలగొద్దు,ఉద్యోగ ధర్మాన్ని విస్మరించొద్దు
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,పెన్ పవర్ జులై 24:**

ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశాభావంతో రెవెన్యూ కార్యాలయాలకు వస్తారని,సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో పుంగనూరు,పలమనేరు మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్వోలు,విలేజ్ సర్వేయర్లతో జిల్లా కలెక్టర్,డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ శాఖకు సంబంధించి రికార్డుల నిర్వహణ, రక్షణ బాధ్యత రెవెన్యూ అధికారులదేనని, రికార్డుల నిర్వహణ సక్రమంగా జరిగినట్లయితే ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుండి అందిన అర్జీలకు క్షేత్రస్థాయిలో సరైన విచారణ జరిపి న్యాయం చేకూర్చి, సంతృప్త స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.మండల స్థాయిలో ప్రజల నుండి అందిన అర్జీలకు మండల స్థాయిలోనే సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, సరియైన కారణం ఉంటేనే జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కు పంపాలని సూచించారు. సరైన కారణాలు లేకుండా అర్జీలను తిరస్కరించవద్దని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనల మేరకు ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని అవినీతికి తావు లేకుండా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని తెలిపారు.రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజల నుండి రైతుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది, అవినీతి జరిగినట్లు తమ దృష్టికి వస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.రాజకీయ మిత్రులకు లొంగవద్దని ఉద్యోగ ధర్మాన్ని విస్మరించవద్దని సూచించారు.రెవెన్యూ సిబ్బందిపై దాడులు జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి అర్జీని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు.బియాండ్ ఎస్ఎల్ఎ అర్జీలను గరిష్టంగా ఐదు రోజులలోపు పరిష్కరించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.మండలాలలో సమస్యల పరిష్కారంలో డిప్యూటీ తహశీల్దారులకు, తహశీల్దార్లకు వీఆర్వోలు,విలేజ్ సర్వేయర్లు సహకరించాలని తెలిపారు.ప్రతివారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పొందుతున్న దాదాపు 400 అర్జీలలో 300 పై చిలుకు రెవెన్యూ మరియు రీసర్వేకు సంబంధించిన అర్జీలు అందుతున్నాయని వీటికి సంబంధించి సరైన రీతిలో ఎండార్స్మెంట్ చేసి సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది తమ సమస్యలను విన్నవించు కోవడానికి ప్రతి మూడవ శనివారం సాయంత్రం 5గంటల తర్వాత జిల్లా కేంద్రంలోని డిఆర్ఓ ను సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డిఓ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యాసంస్థలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ శాఖలు ప్రారంభించాలి

### ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్సపై శిక్షణ ఇవ్వాలి - ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ

**కావలి పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 24**

కావలి డివిజన్ లోని ప్రతీ ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ శాఖలు ప్రారంభించాలని ఆర్డీఓ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు యం సన్నీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆర్డీఓ కార్యాలయ సమావేశమందిరంలో డివిజన్ లోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ లతో జూనియర్ రెడ్ క్రాస్ మరియు యూత్ రెడ్ క్రాస్ లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెడ్ క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ జీన్ హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మరియు జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్స, సీపీఆర్ ( గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు పునర్జీవం చేసే ప్రక్రియ ) నేర్పించాలని, అందుకు కావలి రెడ్ క్రాస్ సహకారం అందిస్తుందని అన్నారు.రెడ్ క్రాస్ రిసోర్స్ పర్సన్ యస్కె అబ్దుల్ కలాం జూనియర్, యూత్ రెడ్ క్రాస్ పనివిధానం, మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఉపవిద్యాశాఖాధికారి యం హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే




కొంతమంది దురవ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిసలుగా మారి జీవితాలు కోల్పోతున్నారని, బాల్యంలోనే రెడ్ క్రాస్ లాంటి మానవత, సేవ, ఆరోగ్య పరిరక్షణ, అంతర్జాతీయ స్నేహంలపై అవగాహన కల్పించే సంస్థలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పి శ్రీధర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఇలింద్ర శ్రీవాణి, జనిగర్ల మనోహర్, జూనియర్ రెడ్ క్రాస్ పర్యవేక్షకులు బెజవాడ ప్రసన్న కుమార్, కన్వీనర్లు గాదిరెడ్డిహరనాథ్, పి సాయికుమార్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ యన్ ప్రణీత్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, మండల విద్యాశాఖాధికారి గోవిందయ్య, వివిధ కళాశాలలు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# 20 సం. తర్వాత సినిమా చూసిన ఎమ్మెల్యే








**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 24**

డిప్యూటీ సీఎం, సినీ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘హరిహర వీరమల్లు’ సినిమాకు బుధవారం రాత్రి కావలి పట్టణం మానస హాల్ లో ప్రదర్శించారు.ఈ ఫ్యాన్ షో కి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి రావటంతో థియేటర్ వద్ద సందడి వాతావరణం కనిపించింది పవన్ అభిమాని సిద్దు ఆధ్వర్యంలో పవన్ అభిమానులు, జన సైనికులు టపాసులు కాల్చి ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి. కప్పుర హారతి ఇచ్చి ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేపిచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు తెలియజేసారు. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో ‘హరిహర వీరమల్లు’ అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.


## వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి : పెన్ పవర్ - (ఆర్సి ఇంచార్జ్) జులై 24**

కావలి పట్టణానికి చెందిన రామస్వామి హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామస్వామి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమం జమ్మలపాలెం లోని కెవిఆర్ కన్వెన్షన్ నందు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్స్ ఆధ్వర్యంలో నారాయణవనంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్





**తిరుపతి /పెన్ పవర్/జూలై 24**

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం నారాయణవనం మండల కేంద్రంలోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణవనం వైద్యాధికారులు డాక్టర్ ఎం.దర్శిత్ రాజు, డాక్టర్ బి.రాగసుధ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య భాను, సిహెచ్ఓ హరినాథ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీవల్లి, సూపర్వైజర్లు యశోదరమ్మ, వరలక్ష్మీ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ డ్రాప్ ఔట్లు లేని జిల్లాగా మార్చాలి

## ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువ సమయం గడపాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు,పెన్ పవర్ జూలై 24**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి ప్రభుత్వం అనేక వసతులను కల్పిస్తుందని,పుస్తకాలు, యూనిఫారంలు, బూట్లు తదితర అవసరాలన్నిటిని కల్పిస్తు,తల్లికి వందనం కూడా ప్రభుత్వం అందిస్తోందని, అయినప్పటికీ పిల్లలు బడి మానివేయడం అనేది ఆందోళన కలిగిస్తున్న అంశమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లావిద్యాశాఖ,సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు,ఆయా మండలాల క్లస్టర్ ఉపాధ్యాయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఇఓ వరలక్ష్మి,సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 4447మంది డ్రాప్ ఔట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, బడి మాని వేసిన ప్రతి విద్యార్థి ఇంటికి హెడ్ మాస్టర్ వెళ్లి మాట్లాడాలని,విద్యార్థి పరిస్థితిని తెలుసుకొని బడిలో చేర్పించాలని తెలిపారు.పాఠశాలలో ప్రతి తరగతి వారీగా గత రెండు సంవత్సరాలు 2023-24 మరియు 2024-25 లలో చదివిన ప్రతి విద్యార్థి ప్రస్తుతం 2025-26 సంవత్సరాలలో కొనసాగుతున్నారా లేదా గుర్తించి విద్యను కొనసాగించిన విద్యార్థులను డ్రాప్ అవుట్ గా గుర్తించవలయును. గుర్తించిన డ్రాప్ అవుట్ విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని వారి ఇంటికి కనీసం ఐదుసార్లు అయినా సందర్శించి వారి తల్లిదండ్రుల విద్యార్థులతో విద్య యొక్క ఆవశ్యకతను చర్చించి ఆవిద్యార్థులను పాఠశాలలలో తిరిగి చేర్చవలనని తెలిపారు. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో వసతులతో పాటు,విద్యార్థుల నమోదు శాతం పెంచాలని తెలిపారు. క్లస్టర్ హెడ్ మాస్టర్లు కూడా ప్రతి పాఠశాలను పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ద్వారా తమ పరిధిలోని పాఠశాలలో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుడు విద్యార్థులతో వీలున్నంత ఎక్కువ సమయం గడపాలని, అప్పుడే విద్యార్థి మానసిక పరిస్థితి తెలుస్తుందని,వారికీ ఆత్మ స్థైర్యం పెరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థత గల ఉపాధ్యాయులు ఉంటారని,అయితే వీరు విద్యార్థులపై ఎక్కువ దృష్టి పెట్టాలని,వారికీ సన్నిహితంగా ఉండాలని అప్పుడే వారి లోని లోపాలను తెలుసుకో గలుగుతారని అన్నారు. ఈ ఏడాది 10వతరగతి ఫలితాలు మెరుగ్గా ఉండాలని,ప్రభుత్వం ఎప్పుడూ లేని విధంగా చదువుపై ఎక్కువ దృష్టి పెట్టి,ఎక్కువుగా ఖర్చు చేస్తోందని దాని ఫలితం కనపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం..

### మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**సీతారాంపురం పెన్ పవర్ జూలై 24**

స్థానిక వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన చంద్రబాబు షూరిటీడమోసం గ్యారెంటీ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో వచ్చేందుకు వందల సంఖ్యలో హామీలు ఇచ్చి ప్రస్తుతం ఆ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అంటూ హామీలు ఇచ్చి ప్రస్తుతం జిల్లా వరకే అంటున్నారని అదేవిధంగా ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే సాక్షాత్తు మంత్రి అచ్చం నాయుడు రాష్ట్రాన్ని అమ్మాలి అన్నట్లుగా మాట్లాడుతున్నారని ఇవన్నీ ప్రజలను గమనించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో వచ్చేందుకు బిజెపి జనసేన టిడిపి కోటి మిగతా ఏర్పడి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ఎన్నికలకు వచ్చారని వీరందరిని జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు గతంలో వారు మేనిఫెస్టో ప్రకటన సమయంలో కూడా బిజెపి నాయకులు దాని ముట్టుకోలేదని ఇవి అబద్ధపు హామీలన్నీ విషయం వారికి అప్పుడే తెలుసు అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అవి ఏవి కావడం లేదు అని ప్రజలు దీనిని గుర్తించుకోవాలని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అందుకనే జగన్మోహన్ రెడ్డి ఈ పోరాటం చేస్తున్నారని దీనికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతమరెడ్డి వెంకటసుబ్బారెడ్డి. మండల ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి. జడ్పిటిసి సభ్యుడు చెరుకుపల్లి రమణారెడ్డి. మాజీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు పాలగిరి చిన్నల్లుర్ రాజు. మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య. పాణ్యం రమణయ్య . పిడతల ఓబులేసు తిరుపాలు సతీష్. అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ దుగ్గయ్య. తదితర వైయస్సార్సీపి కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ తొలిసారి సమావేశం

**శ్రీకాళహస్తి పెన్ పవర్,జూలై 24 :**

శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి హాస్పిటల్ నందు ఏర్పాటు చేయవలసిన వసతులు మరియు ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కావలసిన మౌలిక వసతులపై చర్చించి దాతలు మరియు ప్రభుత్వ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సభ్యులు వినయ్ కుమార్, సుమతి, రమేష్ బాబు, కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ కాళహస్తి శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డి స్నేహితుడు ఆశ్రత ఇన్ఫ్రా అధినేత డి వి ఎస్ శ్రీధర్ వర్మ ఐదు లక్షల రూపాయలకు హాస్పిటల్కు అవసరమైన పరికరాలను అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు వారికి హాస్పిటల్ తరఫున ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే.





## రెడ్ బుక్ రాజ్యాంగంతో వైసిపి నాయకులు పై అక్రమ కేసులు- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 24**

ప్రశాంతంగా ఉండే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మొదలుపెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ,అక్రమ కేసులు బనాయిస్తోందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్రమ కేసులతో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని,చంద్రబాబు స్క్రిప్ట్ మేరకు నడుచుకునే సిట్ ను ఏర్పాటు చేసి లేని మద్యం దోపిడి జరిగిందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని,ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున గొంతెత్తి ప్రశ్నించే ప్రతి నాయకుడిని అక్రమ కేసులతో అరెస్టులు చేస్తూ జరగని దోపిడీ జరిగిందని తమ పచ్చ మీడియాతో కూటమి ప్రభుత్వం బాకా ఊదిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన భూమిక పోషించాల్సిన మీడియా వ్యవస్థను తన కను సైగల్లో పచ్చ మీడియా ద్వారా ప్రజలకు తెలియాల్సిన నిజాలను తెలియజేయకుండా,కూటమి ప్రభుత్వ అరాచక పాలనను కప్పిపుచ్చుకునే విధంగా సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేసేశామని,ప్రజలను ఒక అభూత కల్పన ప్రపంచంలోకి పచ్చ మీడియా,కూటమి ప్రభుత్వం తీసుకు వెళుతున్నాయని తెలిపారు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి,ప్రజల తరఫున ప్రశ్నించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టే కూటమి ఎప్పటికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.ప్రజలు మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవుతారు జగన్ 2.0 పరిపాలనలో తమ మార్క్ ఏంటో చూపిస్తామని కిలివేటి సంజీవయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, కాకాణి పూజిత పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడ రైల్వే డివిజన్‌లో

# భారీ మార్పులు

### జూలై, ఆగస్టు నెలల్లో 100కు పైగా రైళ్ల రద్దు, దారి మళ్లింపు

**తిరుపతి/పెన్ పవర్/జూలై24**

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ప్రస్తుతం నాన్-ఇంటర్ లాకింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పుల ప్రభావం జూలై 23వ తేదీ నుంచి ఆగస్టు 24వ తేదీ వరకూ సాగనుంది. ఈ కాలంలో మొత్తం 53 రైళ్లు పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయబడ్డాయి. అదనంగా 50 రైళ్లను ఇతర మార్గాలుగా మళ్లించగా, మరికొన్ని రైళ్ల సమయాలను పునఃనిర్వచించారు, కొన్ని రీషెడ్యూల్ చేశారు.

**రద్దైన రైళ్లు:**

జూలై 23 నుంచి 29 వరకు మరియు ఆగస్టు 6 నుంచి 24 వరకు నిందిత కాలంగా పేర్కొంటూ, ఈ క్రింది రైళ్లు రద్దయ్యాయి: విజయవాడ నుంచి: ఒంగోలు, తెనాలి, బిట్రగుంట, గుంటూరు, రేపల్లె-తెనాలి, గూడూరు, రేపల్లె-మార్కాపురం రోడ్డు

**ఇతర ప్రధాన మార్గాల్లో:**

సికింద్రాబాద్-గూడూరు, తిరుపతి-లింగంపల్లి, లింగంపల్లి-తిరుపతి, నరసాపురం-ధర్మవరం, రేణిగుంట-కాకినాడ, విశాఖపట్నం-తిరుపతి, జల్నా-తిరుపతి, చర్లపల్లి-తిరుపతి, యస్వంత్‌పూర్-తుగ్లకాబాద్, రోయాపురం-పటేల్ నగర్, పాక్షికంగా రద్దైన రైళ్లు - తాత్కాలిక మార్పులు.

**ఈ రైళ్లలో కొంత దూరం వరకు మాత్రమే సేవలు అందించబడి, మిగిలిన దూరంలో రద్దు చేశారు**

కాచిగూడ-రేపల్లె, చర్లపల్లి-రేపల్లె, రేపల్లె-సికింద్రాబాద్, రేపల్లె-వికారాబాద్

దారి మళ్లించిన రైళ్లు (2%-29 జూలై):

**రైల్వే శాఖ కొన్ని దూరప్రాంతాల రైళ్లను మార్గం మళ్లించాల్సి వచ్చింది:**

షాలిమార్-చెన్నై, హౌరా-బెంగళూరు, నిజాముద్దీన్-ఎర్నాకుళం, జోధ్‌పూర్-చెన్నై, అయోధ్య-రామేశ్వరం, ఖరగ్‌పూర్-విల్లుపురం, సంత్రగచ్చి-మంగళూరు, పురూలియా-తిరునల్వేలి, గయా-చెన్నై, అగర్తల-బెంగళూరు, హౌరా-తిరుపతి, మధురై-చండీగఢ్, తిరుపతి-భువనేశ్వర్, ధన్‌బాద్-అలప్పుజా, గోరఖ్‌పూర్-కొచ్చువేలీ, సమయాల్లో మార్పు (రీస్కెడ్యూల్)

**రైల్వే శాఖ ప్రకారం:**

15 రైళ్లకు సమయాల్లో మార్పు. 4 రైళ్లను రీషెడ్యూల్ చేశారు.

**ప్రయాణికులకు సూచనలు:**

రైల్వే అధికారులు ప్రయాణికులను హెచ్చరిస్తూ, ఈ మార్పులను తప్పనిసరిగా గమనించి:

ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని ప్రయాణ వివరాలు వెబ్‌సైట్ లేదా రైల్వే హెల్ప్‌లైన్ ద్వారా చెక్ చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం యాప్ ఉపయోగించవచ్చు.

**ముగింపు:** నాన్-ఇంటర్ లాకింగ్ పనులు అనివార్యమైనవి అయినప్పటికీ, ప్రయాణికుల ప్రయాణాలను గందరగోళంగా మార్చకూడదన్న ఉద్దేశంతో రైల్వే శాఖ ముందస్తుగా మార్పులను ప్రకటించడం జరిగింది. ఈ మార్పులను గమనించి, ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు తక్కువగానే ఉంటాయి.

## బాలకృష్ణారెడ్డి నగర్ లో పర్యటించిన కమిషనర్





**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ ) జూలై 24**

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర్ పరిసర ప్రాంతాల్లో గురువారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ సందర్శించారు అనంతరం. తుఫాన్ హెచ్చరికలు ఉన్న సందర్భముగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలువలను, డ్రైనేజీలను శుభ్రపరిచి అక్కడ ఆక్రములకు గురైన కాలువలను గుర్తించి వాటిని వెంటనే తొలగించటం జరిగింది. వర్షం నీరు ఎక్కడా కాలువలు యందు కానీ రోడ్డు మీద కానీ నిలువ ఉండకుండా నీటిని మరలించే విధంగా శానిటరీ, ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడం జరిగింది.

## తిరుమల శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు



**తిరుపతి/పెన్ పవర్/ జులై 24**

మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళం హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ శ్రీ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు.

## ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

### జిల్లా కలెక్టర్లతో గురువారం సీఎస్ వీడియో కాన్ఫరెన్స్





**చిత్తూరు,పెన్ పవర్ జూలై 24 :**

ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ ఆదేశించారు.రాష్ట్ర సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ4,సీజనల్ వ్యాధుల నియంత్రణ,తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు.చిత్తూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి ఇతర జిల్లా అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో లో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని,ఉచిత ఇసుక పంపిణీ విధానంలో ప్రజలు ఇబ్బంది కలగని రీతిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహనిర్మాణంలో వారి సమస్యలు తెలుసుకుని,నిర్మాణ సామాగ్రి,సాంకేతిక సహకారం అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చూడాలన్నారు.ఆగష్టు 15 వ తేదీలోగా రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి దిశగా పయనించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన నీడ్స్ అసెస్మెంట్ సర్వే నిర్వహించి,వాటిని మార్గదర్సకులకు తెలియజేసి,బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలు మార్గదర్శిలా గుర్తింపు అనుసంధానంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు. అన్ని శాఖల సహకారంతో పై కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్



**త్రిపురాంతకం పెన్ పవర్ జూలై 24**

త్రిపురాంతకం మండలంలోని ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్ లో త్రిపురాంతకం మరియు దోర్నాల మండలం ఆర్ ఎస్ కె సిబ్బంది కి ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల ట్రైనింగ్ లో భాగంగా ఈరోజు మొదటి రోజు ట్రైనింగ్ ప్రారంభమైనది. ట్రైనింగ్ మొదటగా ప్రార్ధన గీతంతో మొదలు చేసుకుని మొదటగా ఆర్ ఎస్ కె సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం ఎగ్జామ్ నిర్వహించి వారికి ప్రకృతి వ్యవసాయం పైన ఎంత అవగాహన అనేది తెలుసుకోవడం జరిగింది. ఏ డి ఏ,వెంకటరమణ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పి.ఎం.డి.ఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క కిరణ జన్య సంయోజక క్రియ ద్వారా మొక్క అనేది 40% కాండం తీసుకుంటుంది 30% వేర్లు తీసుకుంటాయి మిగిలిన 30% అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయనీ తద్వారా భూమిలో పోషకాలు ఉత్పత్తి అవుతాయి. సైన్స్ పరంగా కూడా స్పష్టంగా తెలియపరిచారు. ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి ఎర్ర పంటల గురించి చెప్పడం జరిగింది. పీఎండ్స్ వేయడం వలన భూమిలో సారువంతం పెరిగి ఎరువులు,పురుగుల మందులు వాడకం తగ్గుతాయి అదేవిధంగా పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుల శాతం తగ్గుతాయి వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయి. సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వై విద్యత ప్రతి సూత్రం గురించి చెప్పడం జరిగింది. ప్రతి వి ఏ ఏ పరిధిలో రైతులతో వేపించాలి అదేవిధంగా కూడా వేయాలి అన్ని చెప్పడం జరిగింది. ఎం టి. మద్దయ్యా ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ఎలా తీసుకెల్లె విధానం గురించి వివరించడం జరిగింది. ఇలా వెళ్ళడం వలన ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరికీ తొందరగా చేరడం జరుగుతుంది. డి. అనదురావు గ్రామ సంఘాలలో ఉన్న సప్త సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. వై పి. కె. బ్రహ్మయ్య ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి సైన్స్ గురించి చెప్పడం జరిగింది, సైన్స్ బిహాండ్ నేచురల్ ఫామింగ్ వాటి యొక్క అవగాహన తెలపడం జరిగింది. అలవల వెంకట్ రెడ్డి తన పొలంలో వేసినటువంటి ఏటీఎం కూరగాయల మోడల్ గురించి అదేవిధంగా వారి పొలములో వేసినటువంటి ఏ గ్రేడ్ మోడల్ గురించి వారి మాటలలో వారి అనుభవాలను అందరికీ చెప్పడం జరిగింది. ట్రైనింగ్కి హాజరైన వారు ఏ డి ఏ. వెంకట రమణ ఏవో, బి. సంగమేశ్వర్ రెడ్డి ఏవో.జవహర్ నాయక్,దోర్నాల వై పి ,బ్రహ్మయ్య ఎం టి,మద్దయ్య సిబ్బంది, ఆర్ ఎస్ కె సిబ్బంది.

# సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలి

## గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన ఐ.జి







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 2**

పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని తద్వారా సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలని గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల్లో వార్షిక తనిఖీలను గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి గురువారం నిర్వహించారు. ఈ వార్షిక తనిఖీలలో గుంటూరు రేంజ్ ఐజి జిల్లా పోలీస్ కార్యాలయంలో సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు, సిబ్బంది వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు నిర్వహించే రికార్డులు, పోలీసు సిబ్బంది అర్జీలు, ఉన్నతాధికారులుతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలు మొదలైన వాటిని ఐజీ క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్ గా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమం, విధి నిర్వహణకు అవసరమైన అంశాలపై సకాలంలో స్పందించేలా సిద్ధంగా ఉండాలని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కి, వారి సిబ్బందికి సూచనలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, పోలీసు




సిబ్బంది సంక్షేమం, కార్యాలయాల పనితీరు తదితర అంశాలను జిల్లా ఎస్పీ ఐజీ కి వివరించారు. అదే విధంగా, జిల్లా నేర రికార్డు బ్యూరో (డీసీఆర్‌బీ)లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వారి విధుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగంలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక పోలీసు సిబ్బంది కూడా కొత్త సాంకేతికత పై అవగాహన కలిగి ఉండేలా నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత, సమర్థత పెరిగి ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది పిల్లల విద్య, ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఏదైనా వ్యక్తిగత లేదా విధి సంబంధిత సమస్యలు ఉంటే తెలియచేయాలన్నారు. పోలీసు శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఐజి పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో గుంటూరు రేంజ్ ఐ.జి తో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరావు, ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీఐలు విజయకృష్ణ, నాగరాజు, యం. శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, జగదీష్, షమీముల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పట్ల ప్రజలు సంతృప్తి చెందాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ4 కార్యక్రమం అమలు, డాక్యుమెంట్స్ అప్ లోడ్, ప్రాజెక్ట్స్ భూ సేకరణ తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో లో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఉచిత ఇసుక పంపిణీ విధానంలో ప్రజలు ఇబ్బంది కలగని రీతిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో వారి సమస్యలు తెలుసుకుని, నిర్మాణ సామాగ్రి, సాంకేతిక సహకారం అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చూడాలన్నారు. ఆగష్టు, 15 వ తేదీ లోపు రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకుల తో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి దిశగా పయనించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన 'నీడ్స్ అసెస్మెంట్ సర్వే' నిర్వహించి, వాటిని మార్గదర్సకులకు తెలియజేసి,బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల గుర్తింపు అనుసంధానంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని సిఎస్ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డి ఎస్ ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు ఈ నెల 31వ తేదీలోపు డిస్ప్లే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, చెల్లించని వారి బోర్డ్ లను ఆగస్ట్ 1వ తేదీ నుండి తొలగిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులతో ఫీజుల బకాయిలపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏజన్సీల వారీగా డిమాండ్, బకాయిల వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ ప్రకటనల బోర్డ్స్ ఏజన్సీల నిర్వహకులు ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంతోపాటు గతంలోని బకాయిలు మొత్తం ఈ నెలాఖరులోపు చెల్లించాలన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా ఫీజులు చెల్లించిన, చెల్లించని వారి వివరాలతో ఈ నెల 31 సాయంత్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక మేరకు బకాయిలు చెల్లించని బోర్డ్ లను సమూలంగా తొలగిస్తామన్నారు. అలాగే సదరు బకాయిల వసూళ్లకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఆగస్ట్ 1 నుండి అనధికార లేదా బకాయిలు ఉన్న సంస్థల ప్రకటనల బోర్డ్ లు, హోర్డింగ్స్ ఉండడానికి వీలు లేదని, పట్టణ ప్రణాళిక అధికారులు మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు ప్రణాళిక రచించాలి







**అర్ధవీడు, పెన్ పవర్, జూలై 24**

మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు విపిఆర్ పి యాప్ ద్వారా ప్రణాళికను సిద్ధం చేయాలని ఏపిఎం రమేష్ అన్నారు. గురువారం మండలం కేంద్రమైన అర్ధవీడు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు మండలంలోని వివోఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపిఆర్ పి యాప్ ద్వారా డ్వాక్రా సంఘంలోని సభ్యులు అర్హతలు హక్కుల ప్రణాళిక, జీవనోపాదుల ప్రణాళిక, ప్రభుత్వ ఆస్తులు , సేవలు, మరియు వనరుల అభివృద్ధి ప్రణాళిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక వంటి వాటిని నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రంగనాయకులు సీసీలు, విపిఆర్ పి యాప్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి మేనేజర్ ఎం రాజేశ్వరి మాట్లాడుతూ అర్ధవీడు మండలానికి నాలుగు కోట్ల 23 లక్షల రూపాయలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విఓఎలు టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు. సభ్యులకు మాత్రమే శ్రీ నిధి ఇవ్వాలని , ఒకరి బదులు మరొక్కరికి శ్రీనిధి చేయవద్దని కోరారు. శ్రీనిధి రికవరీ ప్రతినెల కచ్చితంగా కట్టాలని కోరారు. ఓడి రాకుండా చూడాలని విఓఎలను కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు శారద, గురువయ్య, రంగయ్య, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించండి

## పీ -4 బంగారు కుటుంబాలపై విఓఎల సమావేశంలో ఎంపిడిఓ వీరరాజు

**అర్ధవీడు, పెన్ పవర్ , జులై 24**

పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించాలని వీరరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల సమైక్య కార్యాలయం నందు వివోఎల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి 4 బంగారు కుటుంబాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. సమాజంలో అట్టడుగున వున్న పేదరిక కుటుంబాలను వివిధ రూపాలలో సహాయం అందించుటకు దత్తత తీసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. గ్రామాల్లో పేదరికం తగ్గిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు, డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్ , సీసీలు శారద, గురువయ్య , రంగయ్య , క్లస్టర్ కో ఆర్డినేటర్ రంగనాయకులు, శ్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.





## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ

### వైఎస్ఆర్సిపి నాయకుడు -సయ్యద్ షరీఫ్





**పెన్ పవర్, గుంటూరు, జులై.24.**

1.వార్డ్ సమావేశం లో భాగంగా సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 1 వార్డు ఇంచార్జీ సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారు చంద్రబాబు నాయుడు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాడు. ప్రజలకు చేసింది ఏమీ లేదు. అంతా శూన్యం. గుండుసున్న. ఇకనైనా ప్రజలు అర్థం చేసుకొని. అధికారంలో నుంచి దింపేయాలి. వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ పునూరి నాగేశ్వరరావు చిలక రమేష్ మద్ది జగన్మోహనరెడ్డి నాగరాజు షఫీ సిరాజ్ రియాజ్ రబ్బానీ నాగుర్ నాసిర్ ఇర్షాద్ గురునాధం కేశవ సుభాని ఫజల్ షరీఫ్ షఫీ మస్తాన్ వలి ఖాదర్ శ్రీమన్నారాయణ వేణు ఖలీల్ అస్మత్ కృష్ణారెడ్డి షంషీర్ గఫ్ఫార్ మరియు వార్డ్ లో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 24**

మడ అడవుల దినోత్సవం నిర్వహణపై మొక్కలు నాటే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. సూర్యలంక తీర ప్రాంతం, నగర వనాన్ని ఆయన పరిశీలించారు. మడ అడవుల దినోత్సవానికి బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. మడ అడవులు వృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. సూర్యలంకలోని అటవిశాఖ కు చెందిన నగరవనం, సూర్యలంక తీర ప్రాంతంలోని అటవీ భూములను కలెక్టర్ పరిశీలించారు. మడ అడవులు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తుల మంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డిపిఓ ప్రభాకర్ డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

**చిన్నగంజాం,పెన్ పవర్,జులై 24**

న్నగంజాం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, తనిఖీ చేశారు. పొగాకు కొనుగోలు జరుగుతున్న తీరును ఆయన మార్కెట్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు మరియు పొగాకులో తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు జరుగుతున్న తీరును లవన్న అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



# అద్భుత ఫలితాలను ఇస్తున్న పి-4 కార్యక్రమం

### ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

### పి-4 అనేది ప్రభుత్వ పనితీరులో కొత్త ఒరవడి - కలెక్టర్ పి. అరుణ్ బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

నరసరావుపేట పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్షిప్ (పి-4) కార్యక్రమం లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:**

ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పి-4 కార్యక్రమం సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోంది అని అన్నారు. బంగారు కుటుంబం పథకం ద్వారా ఆర్థిక స్థిరత్వం, సామాజిక సమానత్వం సాధించవచ్చని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా అమలవుతున్నాయని వివరించారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. సచివాలయాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, శుభ్రమైన వాతావరణంలోనే ప్రజలకు ఉత్తమ సేవలు అందించవచ్చు అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన పిలుపు ప్రకారం ప్రతి కుటుంబం కనీసం ముగ్గురు కన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.




ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ:

పి-4 అనేది పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే వినూత్న మోడల్. ఇది కేవలం అభివృద్ధి పథకం మాత్రమే కాదు, ప్రభుత్వ పనితీరులో కొత్త ఒరవడి అని అభివర్ణించారు. ప్రైవేటు రంగం, ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రాజెక్టులు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తవుతాయని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగితే పి-




4 ద్వారా గ్రామీణ, పట్టణాభివృద్ధి ఒక్కసారిగా అభివృద్ధి చెందుతుందన్నారు. పి-4 ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమవనున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, టిడిపి కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో కనీవినీ ఎరుగని ప్రగతి -ఎమ్మెల్యే నసీర్

### గడపగడపలో సంక్షేమం వాడవాడలా అభివృద్ధి -ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయం

### నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఒక మైలు రాయి -రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి పెద్ద పీట

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ -57వ డివిజన్‌లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ





**పెన్ పవర్, గుంటూరు, జులై.24.**

సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరులోని 57వ డివిజన్ గడ్డిపాడు, గణేశ్ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ కు తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. నందివెలుగు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఇది గుంటూరు-డెల్టా వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో 90 శాతం అమలు చేశామని, మిగిలిన వాటిపైనా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్,కార్పొరేటర్ రిహానా, క్లస్టర్ ఇంచార్జ్ వేల్పూరి కిరణ్ చట్టా కనకారావు, పల్లె పోగు రమేష్, వెంకటేశ్వరావు, వాసు కాసింబాబు, రమాదేవి, దాసు మాస్టర్, బెనర్జీ మాస్టర్, చాట్ల విజయబాబు, ఆగ్నేస్, అప్పారావు, కుమార్, నూర్, కోటేశ్వరరావు, శోభన్ బాబు, అంకారావు, పవన్, శివ కృష్ణ,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

జిల్లాలోని పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్ లో జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, జిల్లా స్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశమై నల్లబర్లీ పొగాకు కొనుగోలు పై సమీక్షించి పలు అంశాలను ఆమోదించడం జరిగినది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బర్లీ పొగాకు పండించే చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 10 వ తేదీ వరకు కు రీ షెడ్యూల్ చేయడం జరిగిందని, అందుకనుగుణంగా పొగాకు రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తొలి విడతలో ఒక రైతు వద్ద నుండి 2 మెట్రిక్ టన్నులు గాని లేదా 20 క్వింటాళ్ళు గాని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసిందన్నారు. కొనుగోలు ప్రక్రియ తక్కువ క్వింటాళ్ళు నుండి ఎక్కువ క్వింటాళ్ల కలిగిన రైతునుండి ఆరోహణ క్రమంలో 20 క్వింటాళ్ళు కు మించకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లాకు 800 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలుకు అనుమతివ్వగా, ఇప్పటివరకు జిల్లాలో 5.64 కోట్ల రూపాయల విలువ గల 677 మెట్రిక్ టన్నుల పొగాకును 245 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నల్ల బర్లీ పొగాకు రైతులు నష్ట పోకుండా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడైనా కొత్త కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అవసరమైతే, ప్రతిపాదనలను పంపినట్లైతే కొత్త కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 20 శాతంకు మించి తేమ శాతం ఉండరాదని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, మండల వ్యవసాయ శాఖ అధికారుల పై ఉందన్నారు. రైతులు పొగాకు బేళ్ళను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత తేమ శాతం 20 శాతం కంటే ఎక్కువ ఉందని తిప్పిపంపకుండా, కొనుగోలు కేంద్రాలకు తీసుకు రాకముందే పొగాకు తేమ శాతం 20 శాతం లోపు ఉండేలా రైతుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఉందన్నారు. పొగాకు రైతులకు గ్రేడింగ్ మీద అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచనలను జారీచేశారు. రైతుల వద్ద కొను పొగాకు నాణ్యతలో, ప్రమాణాల బాధ్యత, బయ్యర్లకు, ప్రాజెక్ట్ మేనేజర్లకు అప్పగించటం జరిగినదని తెలియజేశారు. గోడౌన్ యొక్క నిల్వకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వచ్చునంత వరకు గోడౌన్ లలో నిల్వవుంచిన పొగాకు యొక్క నాణ్యత, పరిమాణం యొక్క బాధ్యతను గోడౌన్ మేనేజర్ కు, సొసైటీ ఇన్చార్జ్ కి అప్పగించటం జరిగినదని తెలియజేశారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా పొగాకు కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం హరి క్రిష్ణ, జిల్లా సహకార శాఖాధికారి ఇందిరా దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలాజి శాఖ అధికారులు, ఎస్ డబ్ల్యూసి సిడబ్ల్యూసి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహాకవి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు


### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

నరసరావుపేట పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా కాంస్య విగ్రహం వద్ద గురువారం 54వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళ్లు అర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, సీనియర్ నాయకులు మరియు నరసరావుపేట పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ సల్లగుళ్ల సతీష్ మాదిగ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ మహాకవి జాషువా తన అద్భుతమైన కవిత్వం ద్వారా అణగారిన వర్గాల భావోద్వేగాలను అక్షరరూపంలో ప్రజలకు చేరవేశారు అని అన్నారు. అంటరానితనానికి, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఆయన వినిపించిన స్వరం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది అని అన్నారు. ఆయన స్ఫూర్తితో దళిత హక్కుల కోసం మన పోరాటం ఇంకా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజనాలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాషువా సంకల్పాన్ని స్మరించుకున్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళిధర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య ఇతర వైసీపీ నాయకులు





**పెన్ పవర్ కారంపూడి జూలైవ24**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సీనియర్ వైసీపీ నాయకులు యనమల. మురళీధర్ రెడ్డి నియామకం పట్ల కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గురువారం గురజాలలో మురళీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్లయ్య మాట్లాడుతూ మురలీధర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి ఎంతగానో కృషి చేసారని గురజాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలలో అయన సమూచిత స్థానం సంపాదించారని అయన అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మురలీధర్ రెడ్డి సేవకుడిగా జగనన్నకు సైనికుడిలా పనిచేసి పల్నాడు ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మురళిధర్ రెడ్డి మంచి గుర్తింపు పొందరని అలాంటి వ్యక్తిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల పల్నాడు ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్ మొహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గురజాల. రామారావు, వైసీపీ నాయకులు కొత్త. కాశీరెడ్డి, చల్లా. కృష్ణ, భాషా తదితరులు పాల్గొన్నారు.